


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు
ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను,
సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించి
సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06
సంచిక : 09
చైత్ర పౌర్ణమి
ఏప్రిల్ 16, 2022

**నేపథ్యం:**

**శ్రీ సార్ సూచించిన శుభ్రమార్గం**

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగం మనం చేయవలసిన ప్రార్థన, ధర్మాచరణ, ప్రయత్నము, వానికి కావలసిన శరణాగతి గూర్చి: https://drive.google.com/file/d/155S6Rc8E2zrgPxZ1xXr8niy90cWL8V0I/view?usp=sharing |

శ్రమతో సేవ - సేవతో కైవల్యం

(సద్గురువు) చెప్పింది చెప్పినట్లు చేయుటమే సేవ - తక్కినవన్నీ వేషాలు




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్ సమాధి వద్ద శ్రీ రామ నవమి సంబరాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | సాయి శివ డైరీ | 9 |
| 3 | సార్ లెటర్లు | 13 |
| 4 | భక్తుల అనుభవాలు | 21 |
| 5 | నిత్య సత్యాలు | 31 |


# సంపాదకీయం

## శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరించి - ఆచరింప చేసిన శుభ్రమార్గం

### శ్రీ సార్ శుభ్రమార్గం - లక్ష్యం

శ్రీ సార్ సద్గురువులు. శ్రీ మాస్టారు, శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధి, సేవ, సాంగత్యము-అనుగ్రహముతో తీవ్ర కృషి, సాధన చేసి వారు ఆచరించి అందరికీ చూపిన శుభ్ర మార్గం.

1. **సత్యం ధర్మం తప్పకూడదు అని చెప్పటం, ఆచరింప చేయటం.** అవి ఎన్నో రకాలు. ఉదా - శ్రీ సార్ కు **శ్రీ స్వామి ప్రసాదించిన స్వప్న ఆదేశములు, చీటీలను వారు తు||చ|| తప్పక ఆచరించి, స్వామి ఎలా ఆచరింప చేసారో చెబుతుండేవారు**. శ్రీ స్వామి వారి ఆజ్ఞ ప్రకారం (చీటీ

కానీ స్వప్న సందేశాలు) ప్రకారం - సాయి చదువు, శివ చదువులలో (పీహెచ్డీ విషయంలో) లాభా లాభాలు, కష్టనష్టాలకు భయపడి మానకుండా కొనసాగించేట్లు మార్గదర్శకత్వం, చేయించడం.


2. **గృహస్థ ధర్మం** విషయంలో నాకు, **బ్రహ్మచర్య ధర్మాలు** (ప్రసాద్, సాయి, శివ మొదలైన ఇంకా ఎవరికైనా) **సత్యం-ధర్మం** తప్పకుండా సూచనలు చెప్పటం, నడిపించటం కూడా.
3. స్కూల్ టీచర్స్ గాని, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో పని చేసేవారు కానీ అందరూ **విధి నిర్వహణలో సత్యం ధర్మం** తప్పకుండా చేయాలని సత్సంగంలో వివరించేవారు.
4. మనకు చదువు, ఉద్యోగం, ఆడవారు గృహ నిర్వహణ, **ఎవరి విధి నిర్వహణ వారు సక్రమంగా, ధర్మంగా భగవంతుని సేవగా చేయాలని చెప్పేవారు.**
5. **భక్తి అంటే పూజ మాత్రమే కాదని, ధర్మాచరణ కూడా అని తెలియపరిచేవారు**.
6. సత్సంగంలో ప్రోత్సాహం, పొరపాటు భావాలు దిద్దటం, **గొలగమూడి రావటానికి** ప్రోత్సాహం చేయడం, దాని **ప్రాధాన్యత తెలిపి చేయించడం.**
7. **కాలం-మనసు ఇవ్వటం ప్రాధాన్యము వివరించి చేయించటం.** అందరికీ కాలం, మనసు విషయం పదే పదే చెప్పేవారు.
8. (నాగేశ్వరరావు మాస్టారికి) **ప్రారబ్ద కర్మ తొలగించుకునేందుకు** స్వప్నంలో ప్రదక్షిణల గురించి తెలియపరిచి తడిబట్టలతో **ప్రదక్షిణలు** చేయించటం.
9. నామావళి లోని **ప్రతి నామానికి లీలలు వ్రాసుకో**మని సాయికి మరికొందరికి చెప్పేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

10. **పూజలో మనకు సద్గురు ఇచ్చిన అనుభవాలు, ఆయన చేసిన మేలు తప్పక తలచి పరవశించి చేయాలని, దానికి తగినట్లు శరీరమునకు తగిన క్రమశిక్షణ ఆహార విహారాలు ఉండటం** గురించి చెప్పేవారు.

11. **లోకాభిరామాయణంతో వ్యర్థం చేయవద్దు** అని (శ్రీ స్వామి బోధామృతం, చూచి నేర్చుకో) గ్రంథాలలో వ్రాయడమే కాకుండా వారు తరచూ వచ్చిన భక్తులతో చెప్పేవారు.

12. శ్రీ సార్ **నిష్కామ కర్మ గానూ, సోమరితనం ఉండకుండా అభ్యాసంగానూ, అన్ని జీవులలో శ్రీ స్వామి సేవగాను, ఎప్పుడూ కాలం సద్వినియోగం చేసేవారు.** బ్రహ్మంగారి మఠం నిర్మాణం, భక్తులకు ఏర్పాటుగా రూమ్ కట్టడం, సిమెంటు పనుల్లో గూడ చేయడం, శ్రీ స్వామి గురించో, శ్రీ మాస్టారి గురించో వారి దివ్య లీలలు చెప్పటం, లేదా పుస్తకాలు వ్రాయటం, వారి వద్దకు వచ్చిన వారి చేత కూడా చేయించడం, ముద్రింప చేయించడం నిరంతరం చేస్తూ చేయించేవారు. ఇవన్నీ మనకు మార్గదర్శకం.

13. శ్రీ సార్ **సాధన జాగ్రత్త**గా ఆచరించుకుని, వారి దగ్గరకు (ఆసక్తిగా వచ్చిన వారిని కూడా) పదిమందిలోకి వెళితే భ్రష్టు అయిపోతావు అని శివను, సాయిని కూడా హెచ్చరించి, అంటే మొహమాటానికి ఎవరి దగ్గర పడితే వారి దగ్గర, ఎప్పుడు పడితే అప్పుడు ఏది పడితే అది తినడం, కేవలం లౌకిక సంభాషణలలో వ్యర్థంగా తిరగకూడదని, ఆచరింప చేశారు. **సార్** చెప్పేది చాలా కచ్చితంగా, ఘాటుగా చెప్పడం మాత్రమే కాక గట్టి **వార్నింగ్** లా ఉండేది.

14. స్వామి చేసేది “**మొండి ఎద్దుల సేద్యం**” అని తరచుగా చెప్పేవారు. అనుభవాలను తరచి చూసుకొంటే శ్రీ సార్ చెప్పిన **“జలగ స్వామి**”, “

మొండి ఎద్దుల సేద్యం" ఎంతో ప్రస్ఫుటంగా ఉండటమే కాక విరి పంచన పడిన మన అదృష్టం ఎంతటిదో అనిపిస్తుంది.

15. బ్రహ్మంగారి మఠంలో సత్సంగంలో తరచూ **దైవానికి ప్రీతి కరమైన వారు ఎవరు ?** అనే ప్రశ్న వేసి, పెద్ద పుస్తకం - చిన్న పుస్తకం కథ, **దైవ దర్శనం ఎవరికీ ?** అని అన్నదమ్ముల కథ, **అన్ని జీవులలో దైవమును దర్శించి సేవ చేయాలి** అనే సందేశానికి ఉదాహరణగా చెప్పేవారు.


16. శ్రీ సార్ ఎవరు ఏమనుకుంటారో అనే దానిని లెక్కచేయరు. అందరికీ కూడా చెప్పేవారు. గొలగమూడి రావడంలో, వస్త్రధారణ, ఆహారం నియమములు పాటించుట, కాలం సమర్పించుట మొ|| వానిలో **సద్గురు సన్నిధి, సందేశము, కృపలే ధ్యేయం కాని బంధువుల వ్యాఖ్యానాలు కాదు** అనేది ఆచరింప చేసేవారు.

17. "సిద్ధ్య - సిద్ధ్యో .." శ్లోక భావం తరచుగా చెప్పేవారు, మనం అలవర్చుకోవాలని. "మమ మాయా.." , "ఇంద్రియాణాంహి చరతాం..." , " ఉదా సీనో గత వ్యధ:.. ", "సమ సత్రౌచ మిత్రౌచ.." - ఆ **శ్లోకాల భావాలన్నీ చెప్పి అట్లా ఉండాలి** అని తరచూ చెప్పేవారు.


18. **"అతిథులు - ఆత్మీయులు"** శ్రీ మాష్టారి స్పీచ్ తరచూ చెబుతూ, శ్రీ స్వామి మనను ఆత్మీయులుగా చేసుకొనేందుకు "కర్మ కడిగి శుద్ధి చేస్తున్నారు" అని చెప్పి కష్ట పరిస్థితులలో, అమ్మగారు - శ్రీ మాస్టారు గారు వారి గురించి చెప్పి, **"కష్టాలు అనుగ్రహానికి గుర్తు"** అన్న వారి అనుభవాన్ని పదే పదే వివరించి మనస్సు స్వస్థత పరచే వారు. భవాని గారికి వ్రాసిన లెటర్ లోను, నాకు కూడా **ప్రారబ్ధం అనుభవించేటప్పుడు ఎట్లా భావించాలో** లెటర్స్ లోనూ, సత్సంగం లోనూ చెప్పేవారు. కొందరిని ఆత్మహత్య వంటి ప్రయత్నాలనుండి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కూడా బయట పడవేసారు అంటే అతిశయోక్తి కాదు. భక్తునికి కష్టాల పట్ల భావన- అవగాహన వేరుగా ఉంటుంది, **"న మే భక్త ప్రణశ్యతి" అన్న రీతి సంస్కరిమ్చటం లో వారికి వారే సాటి.**

19. నిరంతరం సద్గురు చింతనలో ఉంటూ **గురు స్తుతి గా** మొదట్లో శ్రీ మాస్టారు పరిచయం ఎట్లా అయిందో, వారి మొదటి సమాగమం గురించి (నాకు తెలిసిన మాస్టర్ గ్రంథంలోనివి) కొన్నిసార్లు వారి సమాధి అనంతర లీలలు, శ్రీ స్వామి వారి లీలలు (అప్పుడు జరిగినవి), నరసీ మెహతా లాంటి అనేక మందివి వచ్చిన వారందరికీ చెప్పేవారు సంతోషంగా.

20. **నియమ పాలన** గురించి చాలా అప్పట్లో ఎక్కువగా తరచుగా చెప్పేవారు. దాని ప్రాధాన్యత కూడా వివరించి శ్రీస్వామి సేవకుల గురించి చెప్పేవారు. విమర్శలు చేయటం పాపం అని, స్వామి సేవ రోసి రెడ్డి గారు, తులసమ్మ గారు, వక్కమ్మ గార్లు ఎలా చేసారో కళ్ళకు కట్టినట్లు చెప్పేవారు.

21. **శ్రీ సిద్ధార్థుడు స్వామి వారి బోధలు** "నేను నా కొడుకునే", "నాకర్మ ఎదుటి వాని కంటి ద్వారం గుండా ప్రవేశించి నాకు తినిపింప చేయటం", ఎదుటి వారి వల్ల మనకు కష్టం కలిగితే ఎలా మనసులో భావం ఉండాలో చెప్పే వారు తరచుగా.

22. **శ్రీ చివటం అమ్మ సూక్తి "వస్తమైన వచ్చిందంటే"** దానిని వివరించేవారు ఎలా రావాలో, ఎలా ఉండాలో, ఎలా నిలుపుకోవాలో చెప్పేవారు.

23. **శ్రీ మాష్టారి మాట "మన ఆలోచనలన్నీ మన అహంకారానికి గుర్తు"**. ఆలోచనలు అనవసరం అని చెప్పేవారు. శ్రీ మాస్టారు చెప్పిన live in

the present ని వివరించేవారు అట్లా యత్నం చేయాలని కేవల శ్రద్ధ కావాలని తరచూ చెప్పేవారు.


24. చివరగా వారు **శ్రీ స్వామి బోధామృతం, చూచి నేర్చుకో అనే రెండింటిలో రాసిన బోధలన్నీవారు ఆచరించి మనకు చెప్పే వారు.**

## సాయి శివ కు శ్రీ సార్ సూచించిన శుభ్రమార్గం


1. స్వామి నీకు సీటు (ఇంజనీరింగ్ లో ) ఇప్పించాడు. ఆయనను తృప్తి పరిచేటట్టుగా టాప్ మోస్ట్ గా నువ్వు చదవడమే ఆయన సేవ.
2. ఆశ్రమ ధర్మాలను క్షుణ్ణంగా పాటించాలి. (బ్రహ్మచారి- గృహస్థ ధర్మాలను, గృహస్థు-సన్యాసి ధర్మాలను కాదు.)
3. పదిమందిలోకి వెళ్లాలనుకోబాకయ్య ! పదిమందిలోకి వెళితే భ్రష్టుడవై పోతావు !!
4. ఎన్ని కష్టాలు పడాల్సి వచ్చినా, నీ వంట నువ్వే వండుకొని తిను. Keep it throughout your life.
5. ఆధ్యాత్మికత పేరిట లోకంలో జరిగే విశృంఖలతను గుర్తించుకో!
6. ఆసనాలు తప్పక మన సాధనలోనూ చదువులోనూ ఒక భాగం. రోజూ వేస్తూ ఉండాలి. భగవంతుడు మన కిచ్చిన పనిని (ఆయనకు ప్రీతి కొరకు ) క్షుణ్ణంగా, ఎవ్వరూ చేయలేనంతగా చెయ్యడం.
7. అనంతాచార్యుల గారి చేసినట్లు నిష్కామ కర్మ చెయ్యి. పదిమందికి నీడ నిచ్చే వృక్షంగా తయారు కావాలి.
8. తల్లిదండ్రుల రూపంలో సాయి ఉన్నారని నిరంతరం గుర్తు పెట్టుకో!
9. "సద్గురుదేవా" అనేది విశ్వగురుడైన దత్తాత్రేయుడి నామం. ఏమారకుండా దర్గాస్వామి చెప్పినట్లు చేయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

10.సద్గురుని లీలలు, భక్తుల అనుభవాలు సేకరించి వ్రాసి పంపించడం. వారి జీవిత చరిత్రలో సన్నివేశాలు అడిగి గ్రంథస్థం చేయడం, వ్యాసాలు వ్రాయడం, సత్సంగం.

11.బ్రహ్మంగారి మఠం ఆరాధన సందర్భంగా భిక్ష - బోధ.

12.సదోపవాసం, ప్రాయశ్చిత్త విధానం, గురుస్తుతి ఎరుక పరచి చేయించడం.

13.రాత్రి అన్నం తినడం మానేస్తే (బి.టెక్ లో) తినిపించడం. శరీర అవసరాలకు - నియమ పాలనకు గల అంతరం తెలుపుతూ ఆచరింప చేయటం.

14.ధ్యానం అభ్యసిస్తూ డైరీ వ్రాయడం, వ్యర్థం తొలగించుకోవడం గూర్చి చెప్పడం.

15.మనస్సు - కాలము ఆయనకు ఇవ్వడం. భేదమనే అడ్డుగోడను కూలద్రోసే technique చెప్పడం - ధ్యాస ఖాళీ సమయాలలో రొటీన్ వర్క్ చేస్తున్నప్పుడు ఎలా నిలుపుకోవాలో చెప్పడం.

36 శ్రీసాయినాథ ప్రబోధామృతము

ఇలాటి యజ్ఞదాన తపః కర్మలతో నిండిన జీవితమే యజ్ఞము. అది పైన చెప్పిన నిష్కామకర్మ, ధర్మ సూత్రాలతో ఉజ్జీవితం చేయబడి వుంటుంది. అట్టివాడు తిండితిన్నాడంటే అది అతడికొరకే కాదు, సకలజీవుల శ్రేయస్సుకొరకు కృషిచేసేందుకు అవసరమైన ఇంధనం; హవిస్సు. అట్టివాడు నిరంతరం తన భావాలలో, మాటలలో చేతలలో ప్రజ్వరిల్లే జ్ఞానాగ్ని చేత తనలోని, సాటివారిలోని వికారాలను దగ్ధంచేసి ప్రతివారి మనోదేహాలనూ భగద్విభూతిగా మార్చే జ్ఞానాగ్నిస్వరూపుడు, యజ్ఞపురుషుడు

**శ్రీ భరద్వాజ మాష్టారు వ్రాసిన సాయి ప్రభోదామృతం లో ఉటంకించబడిన ఈ “యజ్ఞ పురుషుని” కి దర్పణం శ్రీ సార్.**

9/08/2004

సార్ వచ్చేముందు రాత్రి 8:00 గంటలకి చెప్పినవి:

1. ప్రతి చిన్న విషయానికి గురువు పై ఆధార పడటమే అసలైన సాధన.
2. దీనినే మాస్టారు ఇష్టము, అయిష్టము లేకుండా ఉండటమే సాధన అన్నారు.

ఈ రెండూ నువ్వెప్పుడూ బాగా మననం చేస్తూ ఉండు అని అన్నయ్యతో (సాయి సుబ్రహ్మణ్యం) అన్నారు.

సార్ రెండు వారాల క్రితం "మనం చేసే పని ఆయన సేవ" అనే భావం దృఢంగా ఉంచుకోవాలి అని చెప్పారు. ఈ సృష్టి యజ్ఞం చేస్తున్నావు. ఈ చాప రూపం నీ చైతన్యమే ధరించింది. దానికి నువ్వే అందరి రూపాలలో కృషి చేసావు. అలాగే నాకు ఈ పని ఇచ్చావు. నేను అది నీకు తృప్తికరంగా చేయాలి అనే భావం దృఢంగా ఉంచుకోవాలి అన్నారు.

22/08/2004

సద్గురు శ్రీ దర్గాస్వామి వారు గొలగమూడిలో శ్రీ భరద్వాజాశ్రమం వచ్చి ఉన్నారు. సార్ 9:30 గంటలకు స్వామి దర్శనార్థమై మమ్మల్ని తీసుకొని వెళ్లారు. అప్పుడు ఇలా అన్నారు:

"భగవంతుడు మనకిచ్చిన పని చేయడం పైననే మన ధ్యాస ఉండాలి. స్వామి నాకు పూజ చేసే డ్యూటీ ఇచ్చాడు. ఇచ్చిన opportunity ని వినియోగించుకొని నేను బాగా చేయాలి. అంతే కానీ దర్గాస్వామి వచ్చారని,

నాకు పూజకు పోకుండా ఉంటే, మరోరోజు నుండి వెంకయ్య స్వామి నన్ను రానియ్యడు. అందుకే నేను ఉదయాన్నే పోలేదు" అన్నారు.

09/08/2004 : సార్ ఈ రోజు మధ్యాహ్నం 2:00 గంటలకి నాతో ఇలా చెప్పారు: ఎవ్వరు తాకినవీ తినవద్దు. నువ్వు ఎక్కడకి పోయినా, ఎన్ని కష్టాలు పడవలసి వచ్చినా నీ అన్నం నీవే తిను. బేకరీలలో వాటిల్లో తినవద్దు. ఎవరెవరు తాకుతారో వారి దుష్ట సంస్కారాలన్నీ అంటుకుంటాయి. రామకృష్ణ పరమహంస కే అంత ఎఫెక్ట్ ఉంటుందంటే ! - అగ్నిహోత్రం ఆయనది. మన చిన్న నిప్పు కణిక మీద పడితే ఆరిపోతుంది.

02/04/2006: ఈ రోజు 1:30 గంటలప్పుడు నేను శేషగిరి రావు గారి రూం లో కూర్చొని ఎర్ర దర్గస్వామి లీలలు కాసెట్టు లోనివి విని వ్రాస్తున్నాను. సార్ గబగబా ఒక్కరే రూం లోకి వచ్చి తలుపు దగ్గర కేసేసి నా వంట నేను వండుకోవడం గూర్చి చెప్పారు. అసలు ఎవ్వరూ తాకకుండా మంచి నీళ్లు, మజ్జిగ కూడా అంతా విడిగా వండుకోవడం ఎంతో గొప్ప principle అని - తప్పక చేయమని - తాను ఎలా చేస్తున్నదీ చెప్పారు. ఎవరేమన్నా పట్టించుకోవద్దని - ఇలా నేను చెప్పినందుకు నన్ననుకున్నా (సార్ ని) ఫరవాలేదు, మొహమాటాలకు లొంగకు అని చెప్పారు. ఈ వయస్సులోనే చేయాలని నొక్కి చెప్పారు.

ఈ రోజు సాయంత్రం 6 గంటల హారతి తరువాత తప్పకుండా 4 హారతులు ఇవ్వాలని - అలా చేయడానికి కుదిరే జాబ్ చేయాలని - సత్యం, ధర్మం విరుద్ధంగా ఉండే ప్రదేశాలలో చేయకూడదని - భరద్వాజ మాస్టర్ అన్ని

చోట్ల ఎందుకు మానేశారో చెప్పి నాతో “ఇదంతా నీకే చెబుతున్నాను - నీకు అక్కడ జాబ్ లో టైం ఉండకుంటే రిజైన్ చేసి నా దగ్గరికి వచ్చేయి - భోజనం నేను పెడతాను” అన్నారు.

03/04/06 న సార్ సత్సంగం చెప్పిన విషయాలు:

రమణస్థాన్ లో ఒకరికి రమణ మహర్షి కృష్ణ, రాముల సాక్షాత్కారం ప్రసాదించి వీటికన్నా అతీతమైన "నేను" ను దర్శించాలన్న విషయం - సంఘటన చదివారు.

సార్ వేసిన ప్రశ్న : మనకు రమణ మహర్షి ఎందుకు అతనికిలా దర్శనమిచ్చి మంత్రం చెప్పరు?

నేను చెప్పిన సమాధానం "మనకు అతనికి ఉన్నంత తృష్ణ లేదు కనుక" (అతనికి ఉద్యోగం, కుటుంబం మొ||వి అన్నింటి కన్నా కృష్ణ సాక్షాత్కారం పట్ల ప్రీతి అధికం)

అలా తృష్ణ లేకపోయేందుకు కారణం? సార్ చెప్పారు "మన జోలికి చిల్లులుండడం! ఆయన ఎంత కుమ్మరించినా మన జోలికి చిల్లులుంటే నిలువదు కాబట్టి అందుకని మనలోని బలహీనతలను నిర్మూలించుకోవాలి. అప్పుడు ఆయన కృప దక్కుతుంది" అని చెప్పారు.

03/05/06 : వచ్చేసే ముందు సార్ చెప్పినవి.

1. పగలు అస్సలు పడుకోకుండా ఉండడం కూడా ఒక సాధన.
2. జాబ్ లో మధ్యాహ్నం 12 గంటలప్పుడు 10 నిముషాలు చేయనివ్వక పోతే రిజైన్ చేసెయ్యి. Bonded slavery వద్దు.

3. రాత్రి ఆహారం పిండి కానీ, ఏదైనా బాగా మెలుకవ వచ్చే విధంగా ఉండాలి. నీరస పడిపోతామనే భయం లేదు. అభయం మొట్ట మొదటి లక్షణం.
4. బిజీగా ఉండకుండా మనం హారతులు ఇచ్చుకోవడానికి వీలుగా free time ఉండే జాబ్ అయితే చెయ్యాలి కానీ లేకుంటే ఆ వెధవ జాబ్ చేయకుంటే ఏమి? "నా వద్దకు రా! నీకు అన్నం నేను పెడతాను" అన్నారు. జాబ్ లో ఇరుక్కు పోకూడదు. భరద్వాజ మాస్టర్ అన్నమాట "ఆయన నిరంతరం మన వైపు చూస్తుంటే మనం ఎక్కడో చూస్తూ ఉండటం అపచారం గదా!" హారతుల టైం లో మనం ఆయన్ని ఏమీ ప్రార్థించ నక్కర్లేదు. స్వామీ నన్ను శుభ్ర మార్గంలో నడిపించు
5. లెటర్స్ వ్రాస్తూ ఉండూ. నేను రిప్లై ఇస్తుంటా. లెటర్ లో నీ అడ్రస్ వ్రాయి.
6. తపస్సంటే నిద్రాహారాలను జయించడమన్నది కరెక్ట్!
7. సర్వజీవులకు మేలు చేయడమని మాస్టర్ చెప్పినది పైది సాధించనిదే చేయలేము. ఎవరికో రేకుల షెడ్ కట్టడం, సైకిల్ తీసి ఇవ్వడం కాదు. మేలు చేయడం అంటే సంకల్ప మాత్రంతో వారి వ్యాధులు, బాధలూ తీర్చడం.
8. దానికి ముందు “కాలము - మనస్సు” ఇస్తుంటే వారే అన్నీ చేయిస్తారు.
9. రాత్రి ఫుడ్ ఏమి తినాలి?ఏది మంచిది? అనే దానిని మనకు ఏం తింటే మెలకువ వస్తుంది - హాయిగా ఉంటుంది, అదే సరైనది. ఇండికేషన్ కండిషన్ బాగుండటం లెక్క.

ఓం నారాయణ ఆదినారాయణ

## శ్రీ సార్ లెటర్లు

### విద్యార్థి ధర్మం:

చదువుద్వారా మనం సాధించేదే శ్రీ స్వామి వారికి మనం చేసే ఉత్తమ సేవ. అంటే కానీ ఇటుకలు మోసి బిల్డింగ్స్ కడితే కాదు. ఈ రోజు సెల్ ఫోన్స్ వచ్చాయి. టీవీ లకు డిష్ వచ్చింది. కాన్సర్ కూ ట్రీట్మెంట్ వచ్చింది. ఇవన్ని చదువు యెక్క ఫలితాలే. ఇలాంటివి ఎన్నో ? మనకు సెల్ ఫోన్ కనపడుతుంది. దాని వెనుక ఎందరు నిర్విరామ కృషి చేస్తే వచ్చిందో కదా ? వారిలో నీ వంతు కృషి కూడా నీ ఫీల్డ్ లో చేయడమే శ్రీ స్వామి వారికి మనం చేసే ఉత్తమ సేవ.

నీవు చక్కగా చదువుకుని తల్లిదండ్రులను సుఖపెట్టాలి. తల్లిదండ్రుల రూపాలలో సాయి ఉన్నారని నిరంతరం గుర్తు పెట్టుకోవాలి. నిత్యం పూజ, పారాయణ వీలైనంత వరకు చెయ్యి. నీవు చక్కగా చదవడం సాయికి చేసే పూజ అవుతుంది. అదే నిజమైన పూజ. అలా ఆర్జించిన విద్య ద్వారా అనంతాచార్యులు చేసినట్లు నిష్కామకర్మ చెయ్యి. ప్రతి విషయం మాష్టారు చక్కగా బోధిస్తారు. ఆయన వాణి విని చూడు.

నీవు చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తు గల్గి పదిమందికి నీడనిచ్చేవాడివిగా తయారయ్యేటట్లు చేయమని సాయిని ప్రార్తిస్తూ,

మీ పె. సుబ్బరామయ్య.

## విధ్యుక్త ధర్మం - సద్గురు సన్నిధి

సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్ధం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ, లోకంలో పొగడ్తలకు కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.

నీకు ఏ మాత్రం తీరిక ఉన్నా నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల మరల చదివి, శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాష్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ నాంపల్లి బాబాగారి (మహాత్ముల) దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్ధన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.

## ప్రయత్నము - సద్గురుకృప

ఆశీస్సులు వచ్చేది నాలాంటి వారి ప్రార్ధన వల్ల కానే కాదు. మనమాచరించే ధర్మం వలన మాత్రమే. స్టూడెంట్ ధర్మం నీవు ఎంత చక్కగా ఆచరిస్తే అంత చక్కగా ఆశీస్సులు వస్తాయి.

సద్గురుని కృప ఎలా వస్తుంది ? వారి బోధలు ఆచరించిన వారికి కలుగుతుంది. సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ

అనే పంచశీల సూత్రాలను ఆచరించాలి. వాళ్ళుండే దాన్ని బట్టి గదా మనముండేది అన్నారు గదా !

బలహీనమైన మనస్సునకు చాంచల్యము ఎక్కువ, బలము గల మనస్సునకు చాంచల్యము తక్కువ.


## స్వయంకృషి - శరణాగతి

స్వయంకృషి విపరీతంగా ఉంటే స్వధర్మం నిర్దుష్టంగా చేయగలుగుతారు. స్వధర్మం, నిర్దుష్టంగా చేస్తూ అహంకారం రానివ్వకుండా చూచుకుంటే అది సర్వస్య శరణాగతి. దాని ద్వారా దైవాన్ని చేరుతారు. గనుక స్వయంకృషి - స్వధర్మ నిర్వహణ - వేరుగా కనిపించినా రెండూ ఒకటే. వీటిని చక్కగా ఆచరిస్తే పరమాత్మ సర్వస్య శరణాగతి చేయిస్తాడు. అప్పుడు ఇక నేను చేస్తున్నాను అనేది పూర్తిగా పోతుంది. పరమాత్మ చేయించింది చేస్తాడు. ఆయన నడిపించినట్లు నడుస్తాడు. దీనికి ఉదాహరణే శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు. తల్లి బలవంతం మీద లడ్డు ముక్క తినబోతే అది గొంతులో ఇరుక్కుంటుంది. చెంపలేసుకుంటే బయటకొచ్చేసింది. స్త్రీల పునర్వివాహం గూర్చి వ్రాయబోతే శ్రీదత్త ప్రభువు వ్రాయనివ్వరు. అహంకారం పూర్తిగా నశించి సర్వస్యశరణాగతి చేయాలి. అది వారే చేయిస్తారు. స్వయంకృషి, స్వధర్మ నిర్వహణ top గా ఆచరిస్తే ఆ పరమాత్మ మనలను తన ఒడిలోకి తీసుకుంటారు.


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దత్తాస్వామి

## నియమ పాలన:

అన్నం వండి పెట్టమంటే నామ స్మరణతో తయారు చేసి హృదయపూర్వకంగా నివేదించి భోజనం చేస్తుండు. ఇది పూర్తిగా జరగాలి అంటే మొహమాటాలు పోవాలి. వంట చేసే తప్పుడు Friends, చుట్టాలు అడ్డాలు వస్తారు. మాట్లాడిస్తారు. నాకు పూర్తిగా చేయగలననే నమ్మకం లేదు. మనుషులలోకి పోయి వచ్చావు, నీవు పోసే గంజి వద్దని, శ్రీ స్వామి వారు నిరాకరించారు. ఇప్పుడు మనం నివేదిస్తే కూడా అదే వర్తిస్తుంది. చాలా జాగ్రత్తగా నడుచు కుంటేనే ఫలితము. అదే చేయవలసిన పూజ. సరిగా వంట చేయలేకుంటే నివేదన చేసి కూడా చేయని వారమే అవుతాము. నామస్మరణ లేకుండా తింటే వారు స్వీకరించారు అని జాగ్రత్తగా నామ స్మరణ చేయి. కాక బలికి సమర్పించి తినటం.

OM

గొలగమూడి

20-06-2001

చిరంజీవి G.సాయిశివ గారికి,

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మనసు స్థిమితంగా పూర్వం వలె లేదని వ్రాశావు. Sunday Holiday కదా ఆ రోజు ఒక్కరోజు ద్రవాహారం మాత్రమే తీసుకొని ఉపవాసముండు. పండ్ల రసం, పాలు తీసుకో. మూడు వేళలా solid food తినవద్దు. అలా ఒకే

ఒక్కరోజు చేస్తూ సాయిని ప్రార్ధించు. “తెలియక ఏదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. నా ఈ ప్రాయశ్చిత్తమునకు కరుణ చూపి నాకు పూర్వపు స్థిమితమైన మనస్సును ప్రసాదించు ప్రభూ! తమరు నాకు అనుగ్రహించిన పనిని క్షుణ్ణంగా చేసే బుద్ధికుశలత ప్రసాదించు తండ్రీ” అని ప్రార్ధించు. సాయి పరమ దయానిధి. నీ ప్రార్ధనకు తప్పక స్పందించి దయ చూపుతాడు.

శ్రీ సాయికృప కలుగవలెనని ప్రార్ధిస్తూ..

పె. సుబ్బరామ్మయ్య

ఏమీ బెంబేలు పడవద్దు. అంతా సాయి దయ. అంతా మన మంచికే చేస్తారు. కొండంతను గోరంతతో తొలగిస్తారు. ఆ విశ్వాసమే మనలను కాపాడుతుంది.

**ధ్యాస నిలపటం:**

నిద్ర లేస్తూనే పాస్ కు వెళ్లి వచ్చి మొదటి టైం భగవంతుని స్మరణకు వినియోగించు. స్నాన పానాలు అక్కర లేదు. తర్వాత నీ టైం ప్రకారం పూజ చేసుకో. పూజలో భగవంతుడు ఎంత గొప్ప వాడో బాగా భావన చెయ్యి. ప్రతీ అంశాన్ని తీసుకోని అలాంటి అంశాన్ని సృష్టించిన పరమాత్మకు మనం మన హృదయంలో ఎంత గొప్ప పూజ్య భావము ఉంచు కున్నమో తెలిపేదే పూజ.

నీకు ఏమాత్రం మానసిక గ్లాని కల్గినా ధ్యానం చెయ్యి. నా చుట్టూ ప్రక్కల నా లోపల నీవే ఉన్నావు గదా సాయి. అని ఒక పది నిమిషాలు మనస్సుకు రెస్ట్ ఇచ్చావంటే నీ బుర్ర చాలా తీవ్రంగా పనిచేయ సాగుతుంది.

శ్రద్ధతో - చదువు లేనప్పుడు మనసు విశ్రాంతి కోరినప్పుడు – ఎక్కడో ఆలోచించకుండా చూచిన ప్రతి వస్తువులోను విశ్లేషించి బాబాను చూస్తుంటే అది కూడా ధ్యానమే అవుతుంది. ధ్యానమంటే కళ్ళు మూసుకోని కూర్చోవడమే కాదు. క్రొత్త సంవత్సరంలో శ్రీ సాయి ఆశీస్సులు సదా నీకు సమృద్ధిగా లభించాలి అని ప్రార్ధిస్తూ          మీ - పెసల సుబ్బరామయ్య.

## సాధనలో (శ్రద్ధకు) జాగ్రత్తలు:

పదిమందిలో మెలగాలి అన్నారు. “ఆ పదిమంది ఎలాంటి వారు” అనేది అక్కడ చెప్పబడలేదు. కేవలం లౌకికులతో కలసి మనకున్న కొద్ది పాటి ఆధ్యాత్మిక చింతన వారి ప్రభావము వలన పోగొట్టుకో మనలేదు. మనం కలువ వలసిన పదిమంది “like minded people ” అయి ఉండాలి. భావాలు ఒకరి కొకరు పంచుకొనేటట్లు ఉండాలి. అలా కానప్పుడు ఒంటరి బ్రతుకే మంచిది. మనమెప్పుడూ ఒంటరి వాళ్ళము కాదు. మనతోటి మన ఆధ్యాత్మిక గురువుల తోడు ఏ మారకుండా ఉంది. వారితో మానసికంగా నిరతరం గడుపుతుంటే ఎంతో ఉత్తమం.

ఆయనను మెప్పించెందుకే నేను చదువుతున్నాను అనే ఒక్క భావం ఎల్లప్పుడూ మరచిపోకుండా ఉండు. Seminar అయి పోగానే ప్రక్క దోవ పోకుండా నీకు నీవే ధ్యాస నిలుపుకోవాలి. విధ్యార్ధి లక్షణాలు నిత్యం మననం చేస్తుండు. శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలి అని ప్రార్ధిస్తూ.

మితాహారం, జీర్ణ వస్త్రం, కాక దృష్టి, బకధ్యానం – విద్యార్థి లక్షణాలు

**శరణాగతి:**

అన్నీ ఆ సాయినాధుడే చేయిస్తాడు. రోజు minimum 10 లేక 15 నిమిషాలు పూజ ఏ మారకుండా చేస్తూ ఇదంతా నీ సేవే బాబా. నీ సేవ నేను క్షుణ్ణంగా నీవు మెచ్చుకొనేటట్లు చేసేటట్లు చేయి అని ప్రార్థిస్తుండు. సర్వం వారే చూస్తుంటారు. ఇంతకు ముందు వ్రాసినట్లు కాక దృష్టి, బక ధ్యానం, మితాహారం, జీర్ణ వస్త్రం పాటిస్తుండు. సర్వం సాయి సమకూరుస్తారు.

OM

గొలగమూడి,
24-10-2002

Dear Siva,

నీ లెటర్ 23-10-2002 న చేరింది. అమ్మ, అన్న క్షేమంగా ఉన్నారు. అన్న ఆరోగ్యం నెమ్మదిగా ఇంప్రూవ్ అవుతుంది. ఇన్నాళ్ళు శ్రీ స్వామి వారు తన సన్నిధిలో ఉంచు కున్నారు. అదే మహా భాగ్యము. మీ నాన్నగారు 4 రోజుల క్రిందట గొలగమూడి వచ్చి 2 రోజుల తరువాత వెళ్లారు. శ్రీ దర్గా స్వామి వారు స్వప్న దర్శనం ఇవ్వటం చాలా అదృష్టము మరియు మన ప్రోగ్రెస్ కు నిదర్శనం. పనిలో తొందర లేకుండా చదువును మేజర్ సాధనా తీసుకొని మిగిలినవన్నీ సెకండరీగా సాధన సాగించాలి. పరమాత్మ దర్శన ఆశీస్సులు లభించాక ఇంక కోరదగినది ఏమీ లేదు. అంతా ఆయనదే భారము అని నిశ్చింతగా ఉండు. పె. సు.

OM

గొలగమూడి
08-08-03

Dear Siva !

నీ లెటర్ చేరింది. చాలా సంతోషము. నీకు వీలున్నప్పుడు భగవంతుడు చేసిన ఉపకారములన్ని ఒక నోట్స్ లో వ్రాసి పెట్టు. ఈ ఉపకారములకు మనం వారికి కృతజ్ఞులమై ఉండాలి. మొదటిది ఈ శరీరం మనది కాదు. ఆ దైవమే పంచ భూతాలతో ఈ శరీరం ఏర్పరిచి అందు తాను చైతన్య రూపుడుగా ఉండి ఇంత పని చేస్తున్నాడు. మనకంటే కోట్ల మంది ఎంతో క్రింది స్థాయిలో ఉన్నారు. ఆరోగ్యం విషయంలోనూ, ఆర్థిక విషయంలోనూ, నైపుణ్యాల విషయంలోనూ ఎంతో హీన స్థితిలో నున్నారు. మనలను అంతటి ఉత్తమ స్థితిలో ఉంచినందుకు మనం మొదట వారికి నిత్యం కృతజ్ఞతలు తెలిపి వారు మనకిచ్చిన పని క్షుణ్ణంగా ఎవరూ చేయలేనంతగా చేయాలనే దీక్షా బద్ధులమై ఉండాలి. ఆ దీక్షే మనలను సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ చేయిస్తుంది. శరణాగతి సంపూర్ణంగా చేస్తే సర్వం వారే చేస్తారు.

ఆశీస్సులతో పె. సు ||

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ ఆదినారాయణ

**ఉద్యోగ ప్రదాయ నమః**

రావూరి నాగార్జున - గాయత్రి, ఒంగోలు, సెల్: 809 5295 829.

శ్రీ స్వామివారి గురించి విని ఉన్నాను. గొలగమూడి స్వామి వారి మందిరమును దర్శించి ఉన్నాము కానీ స్వామి వారి గురించి ఏమీ తెలియదు. నేను 2010 సంవత్సరంలో బీటెక్ క్యాబా ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు మీద హైదరాబాదు మరియు బెంగళూరులో తిరుగుతున్నాను. కొంతమంది సలహాల పై చిన్న చిన్న ఉద్యోగాలు, డేటా ఎంట్రీ చేసి తృప్తి లేక వేరే సర్టిఫికేషన్ కోర్సులు కూడా చేశాను. టైమ్ అండ్ మనీ వేస్ట్ చేశాను గాని స్థిరమైన ఉద్యోగం రాలేదు.

2014 సంవత్సరంలో గూడూరు సాయికుమార్, శివకృష్ణ స్నేహితుల సలహాపై శ్రీ వెంకయ్య స్వామి వారి గురించి, దత్తస్వామి గురించి తెలుసుకుని తరచూ మా స్నేహితులను కలుసుకుంటూ శ్రీ స్వామివారి లీలలను తెలుసుకున్నాను. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నం కోరికగా శ్రీ గురు చరిత్ర పారాయణ చేస్తే మంచిది అని ఈ స్నేహితుల సలహాగా పారాయణ పూర్తి చేశాను. అలా కొన్నిసార్లు శ్రీ గురుచరిత్ర చదువుతూ కొత్త టెక్నాలజీ కోర్స్ చేశాను. శ్రీ స్వామివారి దీవెనలతో నాకు బెంగళూరులోనే ఉద్యోగం రావడం జరిగింది. ఇక స్వామివారి పై భక్తి విశ్వాసాలు పెరిగి ఏ పని చేసినా స్వామివారికి చెప్పుకుని చేయడం స్టార్ట్ చేయడం అలవాటు అయ్యింది. శ్రీ స్వామి వారి కృప వలన ఉద్యోగ సమస్యలలో నుండి బయటపడ్డాను.

2017 సంవత్సరంలో నా వివాహం జరిగింది కానీ నా శ్రీమతికి బాబాలు అనినా స్వామీజీ అనినా “నాకు నచ్చదు” అని ఖచ్చితంగా చెప్పినప్పుడు స్వామివారే తన మనసును మార్చి తనయందు త్రిప్పుకుంటారు అనుకున్నాను. నా భార్య ఎంసీఏ(M C A ) చదివినా కానీ కొన్ని సబ్జెక్టు

ఫెయిల్ అవ్వడం జరిగింది. పెళ్లి అయిన తర్వాత బెంగుళూరులో ఉద్యోగం చేయాలని తన కోరిక. అలానే వాళ్ల బంధువులకు తెలిసిన ఒక చిన్న కంపెనీలో జాబ్ లో చేరింది. జీతం లేకుండా 6 నుండి 12 నెలలు వర్క్ చేసింది. కొద్ది రోజుల తర్వాత ఆ కంపెనీ వాళ్ళు మేము Salary ఇవ్వలేము, ప్రాజెక్టులు ఏమీ లేవు ఇక మీరు ఆఫీసుకు రావడం అవసరం లేదు అని చెప్పారు. అదే సమయములో ఎంసీఏ సప్లమెంటరీ రిజల్ట్ అన్ని పాస్ అయి ఒక సబ్జెక్టు మాత్రం రెండు మార్కులు లో ఫెయిల్ అయినట్టు రిసల్ట్ వచ్చాయి.


అప్పుడు స్వామి వారి యందు భక్తి కలిగి స్వామివారి మందిరమును దర్శించి, అవధూతల పుస్తకం చదవడం స్టార్ట్ చేసింది. అనుకోని విధంగా మా పక్క ఇంట్లో ఉన్న ఆంటీ నాభార్యను (గాయత్రి) తప్పనిసరిగా ఒక ఇంటర్వ్యూ అటెండ్ అవ్వమని చెప్పి ఈ-మెయిల్ ను ఫార్వర్డ్ చేసింది. గాయత్రికి ఆ కంపెనీ ఏంటి అని కూడా తెలియకుండానే ప్రిపేర్ అయ్యి వెళ్లడం జరిగింది. స్వామి వారి దయవలన అన్ని రౌండ్స్ ఇంటర్వ్యూ క్లియర్ అయ్యాయి. వారు ఎడ్యుకేషన్ డాక్యుమెంట్స్, ఐడెంటిటీ డాక్యుమెంట్ అప్లోడ్ చేయమన్నారు. గాయత్రి రెండు మార్కుల తేడాతో ఒక సబ్జెక్టు పాస్ కాలేదు కనుక యూనివర్సిటీలో కొన్ని మార్పుల వలన ఆ రెండు మార్కులు డిఫరెన్స్ ఉన్న వారిని పాస్ అయినట్లుగా సర్టిఫికెట్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు అని తెలిసి కాలేజీ తరుపున ఆ డాక్యుమెంట్ ను కాలేజీ క్లర్క్ కి ఫీజు ను ఇచ్చి పంపడం జరిగింది. కానీ అనుకోని ఇబ్బందుల వలన ఆ పని పూర్తి అవలేదు. ఇలా రెండు మూడు సార్లు ఆ సర్టిఫికెట్ పని పెండింగ్ లో ఉండిపోయింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

శ్రీ స్వామివారికి చెప్పుకొని బాధపడి ఆ డెడ్లైన్ లోపు ఆ కంపెనీ వారికి సర్టిఫికెట్స్ అప్లోడ్ చేయాలి, స్వామివారే ఈ ఉద్యోగం ఇస్తున్నారు కదా ఇక ఈ సర్టిఫికెట్స్ బాధ్యత కూడా ఆయనదే అని నిర్ణయించుకుని అప్పుడు శ్రీ గురు చరిత్ర పారాయణ చేసాము. అనుకోని విధంగా ఆ తరువాత యూనివర్సిటీకి ప్రయాణం బయలుదేరాము. ఆ ప్రయాణములో ఒక unknown person కనిపించి మా నుండి అన్ని వివరాలు తెలుసుకుని ఆ సర్టిఫికెట్స్ పని తనకు తెలిసిన యూనివర్సిటీ స్టాఫ్ చేత చేయిస్తాను అని చెప్పారు. అనుకోని విధంగా మేము యూనివర్సిటీకి చేరిన వెంటనే ఆ స్టాఫ్ హెల్ప్ చేయడం వలన నాకు సర్టిఫికెట్ పని ఈజీగా అయ్యింది. **ఇది మన స్వామి వారు కాక ఇంకెవరు?** అన్ని డాక్యుమెంట్స్ రెడీ అయ్యాక మాత్రమే ఆ కంపెనీ వారు మమ్మల్ని ఫోన్ చేసి డాక్యుమెంట్ అప్లోడ్ చేయమన్నారు. **అలా అన్ని పనులు యందు శ్రీస్వామి వారు మాకు తోడుగా ఉన్నారు.**

## సంతాన ప్రదాయ నమః

మాకు 2017లో వివాహమైంది కానీ ఆరోగ్య సమస్యల వలన ప్రెగ్నెన్సీ లేట్ అవ్వడం జరిగింది. శ్రీ స్వామి వారు మాకు ఉద్యోగాలు అన్ని ఇచ్చినా ఈ బాధ ఇంకా ఉండిపోయింది. అన్ని రకాల ట్రీట్మెంట్లు తీసుకుంటూ శ్రీ స్వామివారి చరిత్ర, గురుచరిత్ర పారాయణ చేసుకుంటూ స్వామి వారి మీద భారం వేసి, స్వామి మీ దయ ! ఎలాగైనా మీరే మాకు ఒక బిడ్డను ఇవ్వండి అని కోరుకొన్నాము. అలా కొన్ని రోజుల తర్వాత ప్రెగ్నెన్సీ రావడం జరిగింది. శ్రీ స్వామివారి దయవలన ఇప్పుడు మాకు పాప పుట్టి సంతోషంగా ఉన్నాము.

## ఉద్యోగ ప్రదాయ నమః

గంగసాని కుమార్ రెడ్డి, గుంటూరు, 838 386 7343

నేను శ్రీ స్వామివారి గురించి నా మిత్రుడు గూడూరు శివకృష్ణ నుండి తెలుసుకోవడం జరిగింది. మేము విప్రో కంపెనీ లో ఒకే ప్రాజెక్టులో పని చేశాము. అప్పుడు నా మిత్రుడు అవధూత లీల పుస్తకం ఇవ్వడం జరిగింది. మేము తరచూ రామాయణంలోని లీలల గురించి చెప్పుకుంటున్నప్పుడు మా మిత్రుడు వెంకయ్య స్వామివారి లీలల గురించి, స్వామి వారు ఒక అవధూత అని చెప్పడం జరిగింది.

ఆ తరువాత కొన్ని కారణాల వలన మా ప్రాజెక్టు పని పూర్తి అయిపోయి ఇక ప్రాజెక్ట్ రెన్యూవల్ కాలేదు. ఆ సమయంలో వేరే ప్రాజెక్టులు లొకేషన్ రీత్యా దూరంగా ఉండటం వలన అవి ఆక్సెప్ట్ చేయలేకపోయాను. పై కారణాల వలన మా కంపెనీ నుండి నాకు ప్రెషర్ ఎక్కువయ్యి, నా ఉద్యోగం పోవడం జరిగి చాలా మానసిక ఒత్తిడికి గురి అయ్యాను.

నా ఉద్యోగం పోయిన తరువాత నా మిత్రుడి సలహాపై ఎప్పుడో నాకు ఇచ్చిన అవధూత లీల బుక్ పారాయణ చేయడం స్టార్ట్ చేశాను. పారాయణ పూర్తి అయిన కొద్ది రోజులకే కొన్ని company interviews schedule అయ్యాయి. ఇలా నాకు February లో ఉద్యోగం పోయి October లో ఒక కంపెనీ ఆఫర్ రిలీజ్ చేయడంతో ఇప్పుడు ఆ product based company లో జాయిన్ అయ్యాను.

## ఆరోగ్య ప్రదాయ నమః

శ్రీ స్వామి వారిని నేను ఉద్యోగ ప్రయత్నాలలోనే కాకుండా మా నాన్నగారి ఆరోగ్య రీత్యా కూడా మ్రొక్కు కోవడం జరిగింది. మా నాన్న రైతు. Corona టైంలో కూడా బ్యాంకుకు పోవడం రావడం జరుగుతూ ఉండేది. ఎంత జాగ్రత్తలు పాటించినా కూడా కొంచెం ఫీవర్ మరియు కోల్డ్ రావడంతో మాకు కొంచెం corona symptoms లా అనిపించినా నాన్నగారు మామూలు ఫీవర్ లాగనే అని అశ్రద్ధ చేశారు. ఆ symptoms ను కొద్దిగా లేట్ గా గుర్తించడం వలన అది కొంచెం సీరియస్ అయింది. నేను శ్రీస్వామి వారిని మాత్రమే నమ్ముకుని మా నాన్నగారికి బాగా అయితే కరోనా నుంచి కోలుకుంటే గొలగమూడి వచ్చి దర్శనం చేసుకుంటాను అని మ్రొక్కుకున్నాను. ఆ దయామయుడు మా నాన్న గారి ఆరోగ్యం మెరుగు చేశాడు. ఇప్పుడు కొత్త ఉద్యోగం చేసుకుంటూ శ్రీస్వామివారి పారాయణ చేసుకుంటూ ఉన్నాను. త్వరలో శ్రీ స్వామివారి మందిరము దర్శిస్తాను.

ఓం నారాయణ - ఆదినారాయణ

గడ్డం శ్రవణ్ కుమార్ - విశాలి, వరంగల్(USA), +1 (610) 470-9622

వృత్తిరీత్యా నేను 2013 - 2014 సంవత్సరంలో Mphasis private limited, Chennai లో వర్క్ చేస్తున్నప్పుడు నాకు గూడూరు సాయికుమార్ తో పరిచయమైంది. మేము తరచూ మాటల్లో గొలగమూడి వెంకయ్య స్వామి గురించి ప్రస్తావన వచ్చేది. ప్రతి

weekend గూడూర్ కి ఎందుకు ట్రావెల్ చేస్తున్నారు అనుకున్నప్పుడు మేము శనివారం గొలగమూడి స్వామి దర్శనానికి వెళ్తున్నాము అని సాయి చెప్పడం జరిగింది. అలా శ్రీ స్వామివారి గురించి విన్నాను.
అలా నా problems కూడా సాయి తో షేర్ చేసుకున్నప్పుడు శ్రీ స్వామి వారు చాలా powerful అని, అనుకున్నవి జరుగుతాయి అని చెప్పడం జరిగింది.

**సంతాన ప్రదాయ నమః**

నాకు మ్యారేజ్ అయింది కొన్ని సంవత్సరాల వరకూ పిల్లలు లేక పోవడం చేత చాలా hospital and doctors consult చేసినపుడు మీ ఇద్దరి ఆరోగ్యం బాగానే ఉంది, రిపోర్టులు చాలా బాగా ఉన్నాయి అని చెప్పారు. అన్నీ బాగున్నప్పుడు ప్రాబ్లం ఏమిటి మేడం అని అడిగాను. అది చెప్పడానికి నేనేమైనా దేవుడునా డాక్టర్ నే కదా! అని ఆమె బదులు చెప్పారు, అప్పుడు బాగా డిప్రెషన్ గురి  అయ్యాము.

ఇక ఏదైనా చేస్తే దేవుడే చేయాలి అని గట్టి నిర్ణయానికి వచ్చాను. శ్రీస్వామి వారి గురించి తెలిసిన తరువాత Chennai to Nellore train లో వచ్చి శ్రీ స్వామివారి సమాధిని దర్శించుకుని, సాయిమాస్టారు నిలయం దర్శించి స్వామివారి books తీసుకున్నాను. శ్రీ స్వామి వారి జీవిత చరిత్ర పారాయణ చేయడం స్టార్ట్ చేశాము. అలా తరచూ పొద్దున లేచి శ్రీ స్వామివారికి అని కొంచెం ప్రసాదం చేసుకుని Janshatabdi train లో స్టార్ట్ అయ్యి నెల్లూరుకి వచ్చి అక్కడి నుంచి ఆటోలో గొలగమూడి చేరుకునే వాళ్ళము. శ్రీ స్వామి వారి దారము ఇచ్చే మందిరమునకు108 ప్రదక్షిణలు చేయడం మరియు శ్రీ స్వామివారి

ప్రసాదం తీసుకొని తిరిగి సాయంత్రం Nellore to Chennai Jan Shatabdi train లో వెళ్లడం జరిగేది. అలా కొన్ని నెలలు తిరిగినా కూడా అనుకున్న పని జరగలేదు.

ఇక చివరకు పై మిత్రుల సలహా పై శ్రీ స్వామివారికి నాకు ఇష్టమైన పదార్థం వదిలి వేస్తాను అని మొక్కుకున్నాను. అలా నాకు ఇష్టమైన పెరుగు అన్నం శ్రీస్వామివారికి వదిలి వేశాను. స్వామి వారి ప్రేమను ఏమని చెప్పగలను, నేను మరియు నా స్నేహితుడు గూడూరు శివ శ్రీస్వామివారిని దర్శించినప్పుడు శ్రీ స్వామివారి ప్రసాదం పెరుగు అన్నం చివరికి cup నాకు మాత్రమే దొరికేది. నా వెనుక క్యూలైన్ లో వచ్చే శివకి దొరికేది కాదు, అలా రెండు మూడు శనివారాలు జరిగింది. ఈ విధంగా శ్రీ స్వామివారు పాజిటివ్ థాట్స్ ఇస్తున్న కూడా మేము అనుకున్న పని జరగలేదు. Project problems వల్ల నేను Chennai to Bangalore relocate అయ్యాను. అందువలన గొలగమూడికి రావడం పోవడం కొంచెం కష్టంగానే జరిగేది.

పై మిత్రుల సలహా పై శ్రీ స్వామివారికి ఒక టైం పెట్టుకుని ప్రతిరోజూ ఆ టైంలో ప్రదక్షిణలు చేద్దాము అనుకున్నాను. ఆ విధంగా రోజు neelkamal chair లో శ్రీ స్వామివారి పటమును పెట్టుకుని ప్రదక్షిణలు చేస్తూ ఉండేవాడిని. ఏది ఏమైనా స్వామికి ఇచ్చిన టైం లో ప్రదక్షిణలు పూర్తి చేసుకొని మాత్రమే ఆఫీస్ కి వెళ్ళేవాడిని. అలా శ్రీ స్వామివారి దయవలన కొన్ని నెలల తర్వాత నాకు ఒక బాబు పుట్టాడు, ఆ తరువాత ఒక పాప పుట్టింది. ఇలా శ్రీ స్వామివారు నాకు ఉద్యోగ ప్రయత్నాల లోనూ కృప చూపించారు. ఇప్పుడు USA లో family తో ఉంటున్నాను.

ఇప్పుడు కూడా ప్రతి రోజూ ఉదయం శ్రీ స్వామివారి పటానికి నమస్కరించుకుని పని స్టార్ట్ చేస్తాను. ఇంట్లో ఏ ఫంక్షన్, కార్యమైనా శ్రీస్వామివారికి చెప్పుకొని మాత్రమే స్టార్ట్ చేయడం అలవాటయింది.

శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై.

ఓం నారాయణ ఆదినారాయణ

## ఉద్యోగ ప్రదాయ నమః

వంజివాక సురేంద్ర- భారతి, గూడూరు (బెంగుళూరు), 9591444271.

నేను చిన్నప్పటినుండి మా తల్లిదండ్రులతో కలిసి గొలగమూడికి వెళ్తూ వస్తూ ఉండే వాళ్లము. కానీ అన్ని temples లాగానే గొలగమూడి కూడా అనుకునేవాడిని. నా ఇంజనీరింగు గూడూరులో పూర్తి అయిన తరువాత అనేక ఉద్యోగ ప్రయత్నాలు మీద తిరుగుతూ ఉన్నప్పుడు నా స్నేహితుడి ( గూడూరు శివ) వాళ్ల మదర్ నాకు శ్రీ గురు చరిత్ర పుస్తకం ఇవ్వడం జరిగింది.

అలా పారాయణ చేస్తూ ఉండగా హైదరాబాదులో చిన్న ఉద్యోగం దొరికింది. శ్రీ గురుచరిత్ర పారాయణ అయిన తర్వాత నేను అనుకోకుండా షిరిడి దర్శించాను. అలా హైదరాబాదులో ఉద్యోగం చేసుకుంటున్నప్పుడు రోజు మనసు చికాకుగా ఉండేది. గొలగమూడికి రాలేని పరిస్థితుల్లో హైదరాబాదులోని నాంపల్లి బాబా వారి సమాధిని దర్శించమని మిత్రుడు గూడూరు సాయి కుమార్ ఇదివరకు చెప్పి ఉన్నాడు. అలా ఒకసారి శ్రీ స్వామివారి దర్శనం చేసుకో లేకున్నానని బాధపడి శ్రీ నాంపల్లి బాబా వారి సమాధి మందిరము దర్శించాను. అక్కడ శ్రీ వెంకయ్య స్వామి వారి ఫోటోకు అప్పుడే పూజ చేయబడి ఉంది. స్వామి అనుకోగానే దర్శనమిచ్చారే అని అనుకున్నాను. ఆ

సమయంలో నా దగ్గర స్వామి వారి ఫోటో గాని అవధూత లీల పుస్తకం గానీ లేవు. తర్వాత నా స్నేహితులతో మాట్లాడినప్పుడు ఆ రోజు స్వామి వారి ఆరాధన అని చెప్పడం జరిగింది. అలా స్వామివారి ప్రేరణతో ఆరాధన రోజు శ్రీ నాంపల్లి బాబా వారి సమాధి దర్శనం చేసుకుని అక్కడ స్వామి వారి పటమునకు నమస్కరించుచున్నాను.


2012వ సంవత్సరంలో నాకు బెంగుళూరులో ఒక ఉద్యోగం వచ్చింది కానీ అది డైలీ నైట్ షిఫ్ట్ జాబ్. అలా రోజు నైట్ షిఫ్ట్ చేసుకుంటూ శ్రీ స్వామి వారి అవధూత లీల పారాయణ స్టార్ట్ చేసి మంచి ఉద్యోగం రావాలి అని మ్రొక్కుకున్నాను. నా పారాయణ పూర్తి అయిన ఐదు రోజుల్లోనే మా పాత మేనేజరు నాకు కాల్ చేసి బాంబేలో 20 వేల రూపాయల జీతంతో ఉద్యోగం ఇస్తాను అన్నాడు. అలా నేను బాంబే లో జాబ్ లో చేరాను.
ఆ తరువాత భారతి తో నా వివాహం జరిగింది. పెళ్లికి ముందే భారతితో శ్రీ స్వామి వారి గురించి, గొలగమూడి గురించి చెప్పి, శ్రీ స్వామి వారి దయవలననే నాకు ఉద్యోగం వచ్చింది, నేను శ్రీస్వామివారిని నమ్ముకున్నాను అని చెప్పడం జరిగింది. అలా నేను, నా భార్య ఇద్దరం గొలగమూడి వెళ్లి మొదటగా శ్రీ స్వామివారిని పెళ్ళికి ఆహ్వానించాలని మొదటి పెళ్లి పత్రిక ను అక్కడ ఇచ్చాము.

**ఆరోగ్య ప్రదాయ నమః**


ఆ తర్వాత కొన్ని రోజులకే మా నాన్నగారి ఆరోగ్యం బాగలేకుండా వచ్చింది. మా నాన్న గారిని ఐసీయూలో అడ్మిట్ చేశారు. డాక్టర్స్ 90% ఛాన్సెస్ లేవు అని కన్ఫమ్ చేశారు. నేను నా భార్య ఐసీయూలో అడ్మిట్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చేసి వెంటనే గొలగమూడికి బయలుదేరాము, నా భార్య (భారతి) శ్రీ స్వామివారికి ఇలా మొక్కుకున్నది "స్వామి మా మామగారికి పిల్లలంటే చాలా ఇష్టం. అందువలన నాకు ఒక కొడుకు పుట్టే లాగా, మరియు మా బాబు నడిచి తాతా అని పిలిచే వరకూ మామ గారిని బ్రతికించండి" అని. ఆ తర్వాత మేము గొలగమూడి నుంచి నెల్లూరు కి బయలుదేరాము బయలుదేరిన ఐదు నిమిషాలలోనే మాకు హాస్పిటల్ నుంచి ఫోన్ వచ్చింది. మీ మామగారికి కొంచెం బాగుంది ఐసియు నుండి జనరల్ వార్డ్ కి షిఫ్ట్ చేస్తున్నాము కనుక మీరు త్వరగా హాస్పిటల్ కి రండి అని చెప్పారు. ఆ తర్వాత కొద్దిరోజుల్లో డిశ్చార్జ్ అయి మామగారు మాతోనే ఉండినారు. **స్వామివారిని అడిగిన ఐదు నిమిషాల్లోనే హాస్పిటల్ నుంచి కాల్ రావడం ఐసియు నుండి జనరల్ వార్డ్ షిఫ్ట్ చేయడం స్వామివారి కృపకు గాక ఇంకేం కావాలి.**

**ఆశ్రిత కల్పవృక్షాయ నమః**

నేను అలా మొక్కుకున్న తర్వాత 9 నెలలు శ్రీ స్వామివారికి నా సంకల్పం గురించి చెప్పుకుంటూ నమస్కరించుకునే దానిని. అలా స్వామివారు నేను సంకల్పించిన విధముగా మాకు మగబిడ్డను ప్రసాదించి నామకరణ, అన్నప్రాసన, మొదటి పుట్టిన రోజు పండుగలన్నీ చూసే లాగా, వాడి చేత తాత అని పిలిపించుకుని వారితో ఆడుకునే లాగా శ్రీస్వామివారు ఆరోగ్యం ప్రసాదించారు. ఆ తరువాత కొద్ది రోజులకి మామ కాలం చేశారు.

ఇలా అన్నీ బాగా జరుగుతూ ఉండగా మా వారికి ఉద్యోగం లో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. అలా కొన్ని రోజులు ఉద్యోగం లేకపోవడం చేత నేను మళ్ళీ శ్రీస్వామివారికి మొక్కుకున్నాను, స్వామి వారిపై పూర్తి

విశ్వాసం ఉంచి రెండు చీట్లు వేశాను. ఆ చీటిలో ఫలానా తారీకు లోపు ఉద్యోగం వస్తుంది అని వచ్చింది. అలానే మా వారికి ఆ డేట్ కన్నా ముందు గానే జాబ్ వచ్చింది.

మా అక్క వాళ్లకు కూడా పిల్లల విషయంలో నేను మ్రొక్కుకున్నాను. శ్రీ స్వామివారు వారికి ఒక పాపను ప్రసాదించారు. పాప మొదటి పుట్టినరోజు కు స్వామికి ఆ పాపను చూపిస్తాను అని నా మ్రొక్కు, మా బావ గారు ఆ మాటను గౌరవించి మొదటిసారి గొలగమూడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు.

శ్రీ వెంకయ్య స్వామికి జై🙏

## నిత్య సత్యులు శ్రీ సార్

ఓం నారాయణ - ఆదినారాయణ

**మదన్ కు శ్రీ స్వామివారి రూపంలో శ్రీ సార్ మరియు శ్రీ మాస్టర్ గారి స్వప్న దర్శనం:**

మార్చి 20 2022 ఆదివారం,


ప్రసాద్ సార్, నాగలక్ష్మి అక్కయ్య గార్ల అబ్బాయి భరద్వాజ ఉపనయనం సందర్భంగా గొలగమూడి వెళ్ళాము. గురు బంధువులను సార్ సన్నిధిలో కలుసుకున్నందుకు చాలా సంతోషం అనిపించింది. ఈ మధ్యకాలంలో ఆఫీస్ పనులు, కుటుంబ వ్యవహారాలు వలన గొలగమూడికి వెళ్లడం శ్రీ స్వామివారి, శ్రీ సార్ సమాధి మందిరాల దర్శనం కుదరలేదు. కానీ వీలు దొరికినప్పుడల్లా సూళ్లూరుపేటలోని భగవాన్ వెంకయ్య స్వామి వారి ధ్యాన మందిరం దర్శించుకుంటున్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

### ఆదివారం నాటి రాత్రి స్వప్నం ఇలా మొదలైంది

శ్రీ సాయి మాస్టర్ నిలయంలో పెద్ద వేడుక జరుగుతుంది, గురుబంధువులతో ప్రాంగణమంతా కోలాహలంగా ఉంది. సూళ్లూరుపేటలోని భగవాన్ వెంకయ్య స్వామి వారి విగ్రహ రూపంలో శ్రీ సుబ్బరామయ్య సార్ పాలరాతి విగ్రహానికి అభిషేకం జరుగుతుంది. అరే! ఇది ఏమిటి స్వామివారి విగ్రహం లాగే సార్ విగ్రహం ఉంది! అనుకుంటుండగా అదే విగ్రహంలో శ్రీ మాస్టారు గారి ముఖం దర్శనమిచ్చింది. సంభ్రమాశ్చర్యాలతో ఈ దృశ్యాన్ని చూస్తూ పక్కనే ఉన్న సాయి సుబ్రహ్మణ్యం గారితో 'సార్! మీరు గమనించారా శ్రీ సార్ విగ్రహం మాస్టర్ గారి లాగా కనబడుతుంది' అంటే 'అవును మదన్! నాకు భౌతికంగానే దర్శనం అవుతున్నారు' అని చెప్పారు. అంతలో స్వప్నం ముగిసింది.

ఈ స్వప్నం ద్వారా స్వామి వారు, మాస్టారుగారు, సార్ రూపాలు వేరైనా మేమంతా ఒక్కటే అని మరియు సూళ్లూరుపేటలో స్వామివారిని దర్శించుకుంటుంటే అదే రూపంలో లో శ్రీ సార్ స్వప్న దర్శనం ఇవ్వడం ద్వారా మనం ఎక్కడ ఉండి ప్రార్థన చేసినా అది గురువుకే చెందుతుంది అని బోధించారనిపిస్తుంది.

ఓం నారాయణ - ఆదినారాయణ

**చెప్పింది చెప్పినట్లు చేయటమే సేవ - తక్కినవన్నీ వేషాలు**

**- రమణమహర్షి**